

- జిల్లా కేంద్ర ఆసుపత్రికి బెస్ట్ అవార్డు
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్న సూపరింటెండెంట్

# స్వచ్ఛ ఆసుపత్రి

(విజయనగరం అర్బన్)

జిల్లా కేంద్రాస్పత్రికి రాష్ట్రస్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. పారిశుద్ధ్యం నిర్వహణ, పరిశుభ్రత పాటించడం, ఆహ్లాదకర వాతావరణంలో ఆస్పత్రి నిలవడం తదితర అంశాల్లో ముందువరుసలో నిలిచి స్వచ్ఛ్ అవార్డును కైవసం చేసుకుంది. 13 జిల్లాల్లో ప్రభుత్వ ఆ స్పత్రుల్లో పారిశుద్ధ్య స్థితిగతులను పరిశీలించిన ప్రభుత్వం జిల్లా కేంద్రాస్పత్రినే ఉత్తమమైనదిగా గుర్తించి అవార్డును అందించింది. ఆదివారం గాంధీ జయంతి సందర్భం గా తిరుపతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు ఆస్పత్రి సూపరింటెండెంట్ సీతారామరాజుకు అవార్డు అందజేశారు. అభినందలు తెలుపుతూ ఇదే స్ఫూర్తిని

- మిగతా 6లో

## ...రణం

| | కనిష్ఠ |
|---|---|
| ...0 | 26.0 |
| ...0 | 25.0 |
| ...0 | 25.0 |
| ...0 | 25.0 |
| ...0 | 26.0 |



ముఖ్యమంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న దృశ్యం

పేజీ తరువాయి)

# స్వచ్ఛ ఆసుపత్రి

కొనసాగించాలని సీఎం సూచించారు. ప్రభుత్వ వైద్యం అంటే నమ్మకం సన్నగిల్లుతున్న ప్రస్తుత తరుణంలో కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా కేంద్రాస్పత్రిలో అత్యుత్తమ వైద్యసేవలు అందుతున్నాయి. ప్రతిరోజు జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది రోగులు వైద్యసేవలకు ఇక్కడకు వస్తుంటారు.

**పారిశుధ్య నిర్వహణ భేష్**

సాధారణంగా ప్రభుత్వ ఆస్పత్రి అంటే పారిశుధ్యం అంతంతమాత్రమే. అందులో జిల్లా కేంద్రాస్పత్రి అంటే ఇట్టే ఊహించవచ్చు. కానీ విజయనగరం కేంద్రాస్పత్రిలో మాత్రం పారిశుధ్య వ్యవస్థ భేష్. కార్పొరేట్ ఆస్పత్రి మాదిరిగా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడుతుంటారు. పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను ఏజెన్సీకి అప్పగించారు. ఎక్కువ మంది సిబ్బందిని నియమించారు. నిధులు కూడా అధికంగా కేటాయించారు. 'కాయకల్ప' పేరిట రాత్రి, పగలూ తేడా లేకుండా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఆసుపత్రి ఆవరణతో పాటు, అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. రోగులు కూడా వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణపై పూర్తి సంతృప్తితో ఉన్నారు. ఇవన్నీ 'స్వచ్ఛ్' అవార్డు ఎంపికకు ఎంతగానో దోహదపడ్డాయి.